www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి భద్రాద్రి

మంగళవారం | 20 | జనవరి | 2026 పేజీలు : 7


## ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ఉద్యమాలు



-ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి
-సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా

మెయిన్‌లో..

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే..




-ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె
-పోరాడి సాధించిన హక్కులను హరించి వేస్తున్న మోడీ
-ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్

**ప్రజాపక్షం/ఖమ్మం :** మోడీ ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చించకుండా పార్లమెంటులో ఎటువంటి ఆమోదం పొందకుండానే నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తెచ్చిందని వాటిని రద్దు చేయాల్సిందేనని ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్ తెలిపారు. 44 కార్మిక చట్టాల స్థానే నాలుగు లేబర్ కోడ్‌లను కార్మిక సంఘాలతో చర్చించకుండా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 10 జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న చారిత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని ఆమె తెలిపారు. సోమవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మోడీ సర్కార్ ప్రజలను, కార్మిక సంఘాలను చివరకు పార్లమెంటును కూడా గౌరవించే పరిస్థితిలో లేదన్నారు. మోడీ ప్రభుత్వానికి కేవలం ఇద్దరు మాత్రమే కనిపిస్తున్నారని అందులో ఒకరు అదానీ, మరొకరు అంబానీ అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేయాలని మోడీ సర్కార్ భావిస్తుందన్నారు. భారతదేశంలో రాజ్యాంగం స్థానే కార్పొరేట్ వ్యవస్థను తీసుకు రావాలని మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందని

మిగతా 2లో..

## పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం

- వడ్డీలేని రుణాలు మహిళా సాధికారితకు బాటలు
- పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాల అమలు జరగాలి
- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెం క్లబ్‌లో అట్టహాసంగా రుణాల పంపిణీ
- రూ.2.88 కోట్ల మెగా చెక్కు అందజేత
- 60 డివిజన్ల పరిధిలోని 864 గ్రూపులకు వడ్డీలేని రుణాలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని, పేద కుటుంబాలు ఆర్థికాభివృద్ధి వైపుకు అడుగులేస్తాయని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో

మిగతా 2లో..

# రైతుల సంక్షేమమే లక్ష్యం



**ప్రజాపక్షం/ చింతకాని :** ప్రజాపాలనలో రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. రూ. 35.75 కోట్లతో కోదుమూరు, వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులకు, ఎస్సి కాలనీలో రూ.1.85 కోట్లతో అంతర్గత సిసి రోడ్డు పనులకు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి వందనం, పుట్టకోట జెడ్పి రోడ్డు వరకు రూ. 3.50 కోట్లతో చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కోదుమూరు వందనం లిఫ్ట్‌కు సంబంధించి 2013లో మొదటి విడత పనులు పూర్తి చేసి 2,500 ఎకరాలకు సాగునీటిని అందించామన్నారు. చింతకాని మండలం

-1.98 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టుకు ప్రణాళికలు
-వ్యవసాయ రంగానికి రూ. 74.163 కోట్ల ఖర్చు
-అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా 2లో..

## సిపిఐ ఆధ్వర్యంలో నేడు సెమినార్

-హాజరుకానున్న వామపక్ష నేతలు రాజా, ఎంఏ బేబీ, భట్టాచార్య, దేవరాజన్








**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంగళవారం ఖమ్మం ఎస్ఆర్ గార్డెన్స్‌లో జాతీయ స్థాయి సెమినార్ ఏర్పాటు చేసినట్లు సిపిఐ శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. నేటి భారతదేశం వామపక్షాలు

మిగతా 2లో..

# మద్యంపై మారని ప్రభుత్వ తీరు

-సిపిఐ నాయకులు కె. నారాయణ



**ప్రజాపక్షం/ఖమ్మం :** మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూస్తూ ప్రజలను దోచుకుంటున్నారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ తెలిపారు. సోమవారం ఖమ్మంలో వైన్ షాపులను ఆయన సందర్శించారు. ప్రభుత్వాలు మారిన లిక్కర్

మిగతా 2లో..

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి)
అమర్‌జిత్ ఆరోపించారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఈ నాలుగు లేబర్‌కోడ్స్ అమలైతే కార్మికులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె తెలిపారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కరువవుతుందని, సోషల్ సెక్యూరిటీ ఉండదని, పెన్షన్, గ్రాట్యూటీ ఉండవని ఆమె తెలిపారు. ప్రభుత్వం అబద్దాలు చెబుతుందని గతంలో ఉన్న చట్టాల ద్వారా వచ్చిన హక్కులను ఈ నాలుగు లేబర్ కోడ్స్ హరించివేస్తున్నాయన్నారు. ఇప్పటికే కార్మికులకు యాజమాన్యాలు సరైన భద్రత కల్పించడం లేదని వృత్తిలో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన పరిహారం అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బ్రిటీష్ పాలనలో సైతం కార్మిక సంఘాలు పోరాడి హక్కులు సాధించుకున్నాయని బ్రిటీష్ పాలన కంటే మోదీ పాలన మరింత ఇబ్బంది కరంగా మారిందన్నారు. పని గంటల కాలాన్ని పెంచేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పుడు అదనపు పనికి అదనపు వేతనమని చెబుతున్న అది అమలు జరగడం లేదన్నారు. లేబర్ కోడ్స్ విషయంలో నలుగురు కేంద్ర మంత్రులు మారారని కేంద్ర కార్మిక మంత్రి డా॥ మన్సుఖ్ మండవియా చివరి లేబర్ కోడ్స్‌ను తీసుకు వచ్చారన్నారు. కరోనా సమయంలో వలస కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆమె తెలిపారు. లేబర్ కోడ్స్‌ను భారతదేశంలో యావత్ విపక్షం వ్యతిరేకించిందని అయినా మోదీ ప్రభుత్వం అమలుకు పూనుకుందన్నారు. భారత కార్మిక చట్టాలు ఒకప్పుడు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయని కౌర్ తెలిపారు. 1920లో ఏర్పాటైన ఏఐటియుసి స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందని లాలాలజపతిరాయ్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, వివి గిరి లాంటి వారు ఏఐటియుసికి అధ్యక్షులుగా పని చేశారని భారతదేశంలో ఏర్పాటైన తొలి కార్మిక సంఘం ఏఐటియుసి మాత్రమేనన్నారు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి సాధించిన హక్కులను హరించి వేస్తున్నారని ఆమె తెలిపారు. కార్మికుల హక్కుల గురించి ప్రశ్నిస్తే విధి రాతను బట్టి జీవితం నిర్ణయించబడుతుందని మనస్మృతిని గుర్తు చేస్తున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఐక్యంగా పోరాడాలని ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా అన్ని సంఘాలు ఐక్యంగా బంద్‌కు పిలుపునిచ్చాయని తెలిపారు. రైతు సంఘాలు, ఎల్ఐసి, బ్యాంకింగ్, రైల్వేతో పాటు అసంఘటిత రంగ కార్మికులు సైతం సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. నాలుగు లేబర్ కోడ్స్‌పై సభలు, సమావేశాలు, ఆందోళనల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అమర్‌జిత్ కౌర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు ఎండి యాసూఫ్, ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లైమెంట్, గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, సిహెచ్ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం





(మొదటిపేజీ తరువాయి)
కొత్తగూడెం కార్పోరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆయన వడ్డీలేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ.2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మహిళలు పొదుపుతో పాటు చిన్న తరహా పరిశ్రమలు, వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలన్నారు. ఇంటి, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించుకోకుండా ఆర్థికాభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణీ చేసి మహిళలకు భరోసా కల్పించడమే మన లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుండి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎంఎల్‌ఏకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, డిఎంఎస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్‌వి సత్యనారాయణ, టిఎల్‌ఎఫ్ బాధ్యులు ఎంపి సబీరాభేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర రావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడ్డి మురళి, కొమారి హన్మంత రావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీలో కానరాని అభివృద్ధి..!

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు మున్సిపాలిటీలో అభివృద్ధి జాడ కాన రావడం లేదు. ఎన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల తలరాతలు మారినా మణుగూరు మున్సిపాలిటీ మాత్రం మారడం లేదు. మణుగూరు మున్సిపాలిటీకి మోక్షం ఎన్నడు లభిస్తుందోనని ప్రజలు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అటు పంచాయతీ కాక ఇటు మున్సిపాలిటీ కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంచాయతీగా ఉన్నప్పుడు ఎంతో చక్కగా ఉండేది. ఏం చక్కా ప్రజలు వందరోజుల పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. కానీ ఇప్పుడు మున్సిపాలిటీ అనే తోక తగిలించడంతో వందరోజుల పని కరువైపోయింది. నిరుపేదల బతుకు భారమైపోయింది.

**ఈ పాపం ఎవరిది..?**

రాజకీయ నాయకుల స్వలాభం కోసం నిరుపేదలు బలైపోతున్నారు. అటు పంచాయతీ ఎన్నికలు లేక ఇటు మున్సిపాలిటీ ఎన్నికలు లేక పాలన కరువైపోయింది. పల్లెటూర్లను తీసుకువచ్చి మున్సిపాలిటీలో కలిపి ఆనందాన్ని పొందుతున్నారు. ఎలాంటి అభివృద్ధి లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మణుగూరు మున్సిపాలిటీ కాకపోయినా అధికారులు మాత్రం దర్జాగా మున్సిపాలిటీ పన్నులు వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీ అంటే ఎలా ఉండాలో అందుకు భిన్నంగా మణుగూరు మున్సిపాలిటీ ఉంది. వీధిలైట్లు, వెలగవు, దోమల మందు పిచికారి, బ్లీచింగ్ చల్లడం, కాలువల శుభ్రం చేయడం, చెత్త సేకరణ ఇలాంటివేవి ఉండవు కానీ పేరుకు ఇది మున్సిపాలిటీ. అధికారుల్లో కూడా అలాంటి చలనం లేదు. పన్నులు వసూలు చేయడంలో చూపిస్తున్న శ్రద్ధ అభివృద్ధి పై ఏమాత్రం లేదు. మున్సిపాలిటీ పేరు మీద ఎంతో నగదు ఖర్చు చేసి వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. బిల్లులు రాగానే ఆ వాహనాలు ఎటు పోతున్నాయో కూడా అర్థం కాని పరిస్థితి.




మునిసిపల్ కమిషనర్లు మారినప్పుడల్లా ఏదో ఒక వాహనాన్ని కొనుగోలు చేస్తున్నారు.

**ఆ వాహనాలను ఎందుకు కొనుగోలు చేస్తున్నారో..?**

అవి ఎందుకు కానరావడం లేదో అర్థం కాని పరిస్థితి. కొన్ని లక్షల రూపాయలను మున్సిపాలిటీ నగదు దుర్వినియోగం చేశారు. అయినా సరే వీటి పై ఉన్నతాధికారుల చర్యలు శూన్యం. ప్రజా ప్రతినిధులు మారుతున్నారే మణుగూరు మున్సిపాలిటీ పై ఎలాంటి చర్యలు ఉండటం లేదు. అయితే పంచాయతీగానైనా కొనసాగించాలని లేదా మున్సిపాలిటీగా ప్రకటించి ఎన్నికల నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని, ఎన్నికలు నిర్వహించాలని పలువురు ప్రముఖులు కోరుతున్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో నేడు సెమినార్

(మొదటిపేజీ తరువాయి)
ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై ఈ సెమినార్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సెమినార్‌లో సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య, ఆర్ఎస్‌పి జాతీయ కార్యదర్శి మనోజ్ భట్టాచార్య, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కార్యదర్శి డి. దేవరాజన్‌తో పాటు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సెమినార్‌లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు బిజెపి తీరుతో పాటు వామపక్షాలు పురోగమనానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై వక్తలు ప్రసంగించనున్నారన్నారు. ఈ సెమినార్‌లో సిపిఐ జాతీయ నాయకత్వంతో పాటు పల్లా వెంకటరెడ్డి, రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏపి కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొంటారన్నారు.

# మద్యంపై మారని ప్రభుత్వ తీరు


(మొదటిపేజీ తరువాయి)
పాలసీలో మాత్రం మార్పులు రావడం లేదన్నారు. గత ప్రభుత్వాల కంటే లిక్కర్ ద్వారా ప్రస్తుత ప్రభుత్వాలు మరింత ఆదాయాన్ని సంపాదించాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన బెల్ట్‌షాపులను ఎత్తివేస్తామని హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీని మరిచిపోయారని నారాయణ తెలిపారు.లక్ష రూపాయల డిపాజిట్ సొమ్మును ఈ ప్రభుత్వం పెంచిందని బెల్ట్ షాపులను కూడా ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బార్ షాపుల వద్ద మద్య ం వ్యాపారాలను పెంచుకునేందుకు ప్రత్యేక దుకాణాలను ఏర్పాటు చేస్తున్నారని మద్యం దుకాణాల పక్కనే బార్లను తలపించే రీతిలో సిట్టింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన తెలిపారు. కుటుంబాలు ఛిద్రమవుతున్న పాలకులకు పట్టడం లేదని ఆయన తెలిపారు. మద్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకునే పద్ధతిని ప్రభుత్వాలు విడనాడాలని నారాయణ డిమాండ్ చేశారు. మద్యాన్ని కూడా అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారన్నారు. మద్యం దుకాణాల్లో విక్రయించాల్సిన మద్యాన్ని బెల్ట్ షాపుల్లో ఉంచి ఎంఆర్‌పి కంటే అధిక ధరకు విక్రయిస్తున్నారని ఒక్కో బాటిల్‌పై రూ. 25ల నుంచి రూ. 50ల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నారాయణ వెంట సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్ణకుమార్, రావి శివరామకృష్ణ, సిపిఐ నాయకులు మడుపల్లి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)
చుట్టూ నాగార్జున సాగర్ నీళ్లు ఉన్నప్పటికీ కోదుమూరు వందనం రైతులు సాగునీరు అందక ఇబ్బందులు పడ్డారని 2009లో ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామన్నారు. ఆ లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2500 ఎకరాలకు సాగునీటిని అందించేందుకు రెండవ విడతకు శ్రీకారం చుట్టామన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని గమనించి అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను రూ.22,500 కోట్లతో మంజూరు చేశామన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి వారం బిల్లులు చెల్లిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లాలో 2.79 లక్షల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో 1.98 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, సన్న రకానికి రూ. 500 బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రూ. 74,163 కోట్లు వ్యవసాయ రంగానికి ఖర్చు చేశామన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పింఛన్లు, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, సన్నబియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు రూ. 47,710 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులు చదువుకోవాలని 100 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామన్నారు. మధిర అసెంబ్లీ ఐదు మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ ఎంఎల్‌ఏ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్‌యాదవ్, డిఎఫ్‌ఓ సిద్దార్థ్ విక్రం సింగ్, ఇరిగేషన్ ఇఎన్‌సి రమేష్, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏఎంసి ఛైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, లిఫ్ట్ ఛైర్మన్ కొల్లి గోవిందరావు, కాంగ్రెస్ నాయకులు కొప్పుల గోవిందరావు, కూరపాటి కిషోర్, సర్పంచులు కిలారు మనోహర్‌బాబు, దూసరి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చేయూత

ప్రజాపక్షం/ రఘునాథపాలెం : గత ఏనిమి దేళ్లుగా సమాజ సేవ చేస్తూ గ్రామాల్లో ఎవరైనా నిరుపేదలు మరణిస్తే వారి కుటుంబానికి చేయూతనందిస్తున్నారు చిమ్మపుడి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు. చిమ్మపుడి



గ్రామంలో ఇటీవల మృ తి చెందిన దంతాల బాబు కుటుంబాన్ని సోమ వారం గుత్తా వెంకటేశ్వర్లు పరామర్శించి సానుభూతి తెలి పారు. 50 కేజీల బియ్యాన్ని అంద జేశారు. గుత్తా వెంకటేశ్వర్లు అందిస్తున్న సేవల పట్ల గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, దేశగాని నర్సయ్య, దంతాల వెంకటేష్, మాజీ వార్డు సభ్యులు కాకంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరరావు, గంగిరెడ్డి విజయ్‌రెడ్డి, రాచర్ల రామ్మూర్తి, దొంతు సత్యనారాయణ, యర్రా వెంకటరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం



**- రావినూతలలో సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి**





**ప్రజాపక్షం/బోనకల్ :** ప్రతి ఇల్లు, వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సోమవారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్‌ను గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకుని మిగిలినది రాష్ట్ర విద్యుత్‌శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటు చేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ఓ ప్రత్యేకమైంది తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని, కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగా రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. ఇళ్లపై పై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపు సెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 81 గ్రామాల్లో రూ.1,380 కోట్లు ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు బోకల్ మండలంలోని 22గ్రామాలకుగాను రూ.306కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. బోనకల్ మండలం రావినూతల గ్రామంలో రూ.24కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఒక కుటుంబం రూ.14వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని, ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్‌ను ఇంటి అవసరాల కోసం వాడుకునేది వాడుకోగా సంవత్సరం మొత్తంగా కనీసం 1086 సోలార్ విద్యుత్ యూనిట్లను యూనిట్‌కు రూ.2.57 చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే సంవత్సరంలో ఒక కుటుంబానికి కనీసంగా నాలుగు నుంచి ఐదు వేల రూపాయలు మిగులుతుందని వివరించారు. ఇప్పటి వరకు మనం విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించాం కాని ఇక నుంచి విద్యుత్ సంస్థలే ప్రజలకు డబ్బులు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రణాళికలు రూపొందించిందని భట్టి వివరించారు. రైతులు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే విధంగా ఈ అకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా రావినూతల గ్రామంలో ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంట్ పనితీరును విద్యుత్ శాఖ రెడ్కో అధికారులతో కలిసి డిప్యూటీసిఎం భట్టి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్‌రెడ్డి, రెడ్కో ఎండి అనీలా, కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**



**ప్రజాపక్షం/ మధిర :** యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, సినీ నటుడు కృష్ణంరాజు కుమార్తె ప్రసీద తెలిపారు. సోమవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్యతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే ప్రముఖ షుగర్ సర్జన్ డాక్టర్‌గా ఖ్యాతిగాంచిన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి అపోలో ఆస్పత్రికి చెందిన 10మంది డాక్టర్లు, ఖమ్మం నుండి మరో 20 మంది డాక్టర్లు హాజరుకానున్నారని తెలిపారు. షుగర్ నిర్ధారణ అనంతరం అవసరమైన వైద్యంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అకావాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహిళాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మహిళలకు చీరల పంపిణీ ఎమ్మెల్యే మట్టా రాగమయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వాచ్య నాయక్ తండ, లక్ష్మి తండా, హనుమతండ, హనుమ తండా, బోడి మల్లే, తూర్పు పడమర, పడమర లోకవరం, కిష్టయ్య బంజర తదితర గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హత కలిగిన వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి, మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు, మేనేజర్ నాగేశ్వరరావు, నరేష్ మహిళలు పాల్గొన్నారు.

# జూదం ఆడితే జైలుకే..



**ప్రజాపక్షం/కల్లూరు:** జూదం ఆడితే జైలుకే నని తహశీల్దార్ పులి సాంబశివుడు అన్నారు. కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం శివారులో మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి తహశీల్దార్ కార్యాలయంలో కల్లూరు పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ జూదం ఆడిన వారికి లక్ష రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దానితోపాటు రేషన్ కార్డు, సంక్షేమం పథకాలు రద్దవుతాయని వివరించారు. పేకాట స్థావరాల వద్ద 2,400 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వాటిని కోర్టుకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు పేకాట, కోడిపందాలు, తదితర జూదం ఆటలు కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. జూదం ఆటలు ఆడితే ఎలాంటి వారిని వదిలేది లేదని ఎస్సై హరిత హెచ్చరించారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఖమ్మంరూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి**



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని పోలీస్‌స్టేషన్ వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన అరైవ్ అలైవ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం, తప్పిదాల వలనే సంభవిస్తున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్ట్ పెట్టకపోవడంతో పాటు నిబంధనలు పాటించకపోవడమేన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ రూపొందించినట్లు తెలిపారు. దీనిని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రధానంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులలో ఎక్కువగా చోటు చేసుకునే ప్రమాదాలను గుర్తించి కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అలాగే పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్‌హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తామన్నారు. కావున అరైవ్ అలైవ్‌ను కార్యక్రమంగా కాకుండా ఉద్యమంగా తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరుపాడులో తొలి పాలకవర్గ సమావేశం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు పంచాయతీలో తొలి పాలకవర్గ సమావేశాన్ని సర్పంచ్ పుచ్చకాయల శ్రీదేవి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రైతులను కోతుల బెడద నుంచి రక్షించేందుకు కోతులను పట్టాలని తీర్మాణం ప్రవేశపెట్టారు. దీనిపై పాలకవర్గం ఏక అభిప్రాయంతో తీర్మానించి ఆమోదానికి జిల్లా కలెక్టర్‌కు పంపించారు. అలాగే గ్రామంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సర్పంచ్ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బట్టు సుభద్ర, వార్డు మెంబర్లు జూకంటి పుష్పవతి, ఎలటూరి నాగమణి, కర్ణం అరుణ, గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి వనితా క్లబ్ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/ వైరా :** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వాసవి వనితా క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వనమా విశ్వేశ్వర రావు ముఖ్యఅతిథులుగా ఆగిరి వెంకటేష్, ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అమరవాది లక్ష్మీ నారాయణ, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ చారుగుండ్ల శ్రీనివాస రావు పాల్గొన్నారు. వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలుగా మిట్టపల్లి శ్రీమహాలక్ష్మీ , ప్రధాన కార్యదర్శిగా రాయల అన్నపూర్ణ, కోశాధికారిగా మిట్టపల్లి సుధారాణి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు బొగ్గవరపు సునీత, తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షురాలు కొదుమూరి భాగ్యలక్ష్మీ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహిళా సభ అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి, కార్యదర్శి నూకల అన్నపూర్ణ, క్లబ్ గౌరవసలహాదారులు వనమా మణికుమారి, రంగా వాసవి, గజ్జల మాణిక్యమ్మ, మిట్టపల్లి రాజ్యలక్ష్మీ , రాయపూడి ఉషా, కొల్లా నాగమణి, తెల్లాకుల శైలజ తదితరులు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం అనంతరం ముగ్గురు ఆర్యవైశ్య నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.

# సీతారామ కాలువ కోసం గ్రామసభ



**ప్రజాపక్షం/పెనుబల్లి:** సీతారామ ప్రాజెక్టు కాలవ నిర్మాణ పనులకు పెనుబల్లి మండలంలోని చౌడవరం గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. పెనుబల్లి మండల తహసిల్దార్ వీరభద్ర నాయక్ ఆధ్వర్యంలో కె. దబ్బు చౌదారం రెవెన్యూ పరిధిలోని సీతారామ లిఫ్ట్ నీటి పారుదల ప్రాజెక్టు 13 ఎకరాల 35 కుంటలు అవసరమైన భూమిని గుర్తించారు. భూమి సేకరణకు గ్రామసభ నిర్వహించి భూ నిర్వాసితుల రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టుకు అవసరమైన 13 ఎకరాల 35 కుంటల భూమికి సంబంధించిన 29 మంది రైతులతో గ్రామ సభ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టి అధికారులు ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# యాంత్రీకరణకు దరఖాస్తులు స్వీకరణ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఈ నెల 20నుండి 22వరకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కోసం ఖమ్మంరూరల్ మండల రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు, ఏఓ ఉమా నాగేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు వ్యవసాయ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. చిన్న సన్నకారు, ఎస్సీ, ఎస్టీ,మహిళ రైతులకు50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ ఉంటుందన్నారు.

**దరఖాస్తు జతచేయాల్సినవి..**

1) ఆధార్‌కార్డు జిరాక్స్
2) పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్
3) ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్(ఆర్సీ)
4) ఎకరం పైబడి రైతులకు అర్హత
5) రైతు పాస్‌పోర్ట్ ఫోటోలు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ




ప్రజాపక్షం/ములకలపల్లి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు(ములకలపల్లి, పూసుగూడెం)10వ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్వన్ స్టడీ మెటీరియల్ను సోమవారం పుష్పాల కుటుంబం ఆధ్వర్యంలో అందించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు పుష్పాల వెంకన్న, చందర్రావులు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కి శే పుష్పాల జగన్నాధం, ఇందిరమ్మల జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు మండలంలో నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా గత మూడేండ్లుగా మండలంలోని నాలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అయిన ములకలపల్లి, జగన్నాథపురం, పోగలపల్లి, పూసుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ఇన్వన్ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందిస్తున్నామని, ఈ ఏడాది కూడా అందిస్తున్నామని తెలిపారు. అదే విధంగా మండల స్థాయి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ములకలపల్లిలో ఈ ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి గత ఏడాది మాదిరిగా నగదు బహుమతి అందిస్తామని, తమ కుటుంబం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రముఖులు, శనగపాటి సీతారాములు, శనగపాటి మోహరామణి, తాండ్ర బుచ్చిబాబు, కొండవీటి రాజారావు, పుష్పాల సాయి, కొండవీటి చంద్రశేఖర్, పూసుగూడెం సర్పంచ్ భూక్య ధర్మ, యలమంచిలి సునీల్, సంధకూరి జయంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కరకగూడెం: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ హక్కుల సాధన, విద్యాభివృద్ధి లక్ష్యంగా కరకగూడెం మండలంలోని ఎహెచ్ఎస్ కరకగూడెం ఆశ్రమ పాఠశాలలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు అరెం రవీందర్ మాట్లాడుతూ పిఆర్సి నిధులు తక్షణమే విడుదల చేయాలని, డిఏ పెండింగ్ బిల్లులు త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న టిపిటిఎఫ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధానకార్యదర్శి ఇర్ప సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు పోలెబోయిన గంగరాజు,హెడ్ మాస్టర్ తాటి రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఎలక్ట్రానిక్స్‌లో భారీ ప్లేస్‌మెంట్లు



ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని గంగారంలో గల సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన నాలుగో సంవత్సరం విద్యార్థుల్లో 53 మందికి పైగా టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థ సోమవారం కళాశాల క్యాంపస్‌లో నిర్వహించిన జాతీయస్థాయి రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో ప్రొడక్షన్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగాలు లభించాయి. రాత పరీక్ష, టెక్నికల్, హెచ్ఆర్, మౌఖిక ఇంటర్వ్యూల ద్వారా ఈ ఎంపిక జరిగింది. ఎంపికైన విద్యార్థులు చెన్నై, హైదరాబాద్ కేంద్రాల్లో పని చేయనుండగా, వార్షిక వేతనం రూ.2.4 లక్షలు (ఎల్.పి.ఏ) గా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సియస్ఈ విభాగాధిపతి డాక్టర్ షేక్ యాకూబ్, కళాశాల అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు,కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ డియన్ వి కృష్ణారెడ్డి, అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు. డిపార్ట్ మెంట్ ప్లేస్ మెంట్ ఇన్ చార్జీలు, కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్ ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఫిబ్రవరి 1 నుండి ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ

### టోర్నీ బ్రోచర్, ట్రోఫీని ఆవిష్కరించిన డిఎస్పీ



ప్రజాపక్షం/మణుగూరు: లక్ష్మీ మెమోరియల్ సీజన్ 2, ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ వచ్చే నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో టోర్నీ బ్రోచర్,ట్రోఫీని సోమవారం మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని తద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండొచ్చన్నారు. ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నీలు నిర్వహించుకోవాలని కోరారు. మణుగూరు నేతాజీ క్రీడా మైదానంలో రెండోసారి వరుసగా జరిగే లక్ష్మి ప్రీమియర్ లీగ్ టోర్నీ క్రీడా కారుల ఆక్షన్లు ఈ నెల 26 న ఉంటాయని టోర్నీలో ఆడే క్రీడాకారులు రూ.150 లు చెల్లించిన వారు వేలంలో పాల్గొంటారన్నారని నిర్వాహకులు ఉమామహేశ్వరరావు, శశి కుమార్, నాగరాజు లు తెలిపారు. పన్నెండు నుండి పదహారు మాత్రమే ఫ్రాంచేసీలు ఉంటాయన్నారు. విన్నర్స్ కి ట్రోఫీతో పాటు రూ. 30 వేలు, రన్నర్స్ కి ట్రోఫీతో పాటు రూ. 20 వేల నగదు అందించనున్నామన్నారు. పూర్తి వివరాలకు 9949100250, 8866997333, 9505333271నెంబర్లను సంప్రదించాలని ఉమ కోరారు. బ్రోచర్, ట్రోఫీ ఆవిష్కరణలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిండిగ వెంకట్, కార్యదర్శి మార్తి శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన్నం కృష్ణ మోహన్, సీనియర్ జర్నలిస్ట్ పొనగంటి కృష్ణలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### పినపాక శాసనసభ్యులు పాయం




ప్రజాపక్షం/మణుగూరు: మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని వేణు ఫంక్షన్ హాల్ నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇందిరా మహిళా శక్తికి ఆర్థిక బలం, మెప్మా ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు రూ.72,78,405/ వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.72,78,405/ వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాయం వెంకటేశ్వర్లు మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వావలంబన సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మృణాళ్ అక్షర్, సబ్ కలెక్టర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ నరేష్, ఎమ్మార్వో గాండ్ల సురేష్, ఉప సర్పంచ్, సమితి సింగారం శివ సైదులు, టౌన్ అధ్యక్షులు కూచిపూడి బాబు, శివాలయం చైర్మన్ పోలమూరు రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన పాయం







ప్రజాపక్షం/బూర్గంపాడు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఆవరణలో ఏడిఏ తాతారావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి కొరకు వివిధ రకాల యంత్రాల పరికరాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణలో మంజూరైన 94 వివిధ రకాల యంత్ర పరికరాలను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసి, రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేశారని గుర్తు చేశారు. మరల 12 సంవత్సరాల తరువాత తిరిగి ఈ పథకాన్ని పునఃప్రారంభించామని, అందులో భాగంగా బూర్గంపాడు మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వరి స్ట్రాబెలర్ట్, రోటవేటర్, కల్టివేటర్, 2ఎంపి ప్రోప్స్, పవర్ టిల్లర్స్, పవర్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్, వివిధ రకాల పరికరాలను అందించడం జరిగిందన్నారు. ఈ యంత్రాల వలన శ్రమ తగ్గి, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పంటలు పండించి ఎక్కువ ఆదాయం పొందుతారని తెలిపారు. గతంలో జంతువుల మీద ఆధారపడి వ్యవసాయం సాగించారని, అప్పట్లో ఇంటి అవసరాల వరికే పండించి అంతటితోనే సరిపెట్టుకునేవారని, కానీ ఈ యంత్రాల వలన ఒక విప్లవాత్మకమైన మార్పు సంభవిస్తుందన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. యంత్రాల వల్లన కూలీల కొరతను అధిగమించేందుకు ఈ యాంత్రిక పరికరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములారెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి ఆర్ శంకర్, సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్ కుమార్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహిమద్ ఖాన్, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్ కుమార్, శనగ కిషోర్, కైపు లక్ష్మీనారాయణరెడ్డి, ఇంగు రమేష్,ఏఈవోలు శృతి, నాగవైష్ణవి, పవన్ కుమార్, రైతులు గాదె నర్సిరెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, భజన నాగం, బత్తిన రామకృష్ణ పాల్గొన్నారు.

## సింగరేణి భవిష్యత్తుపై రాజీపడేది లేదు..




ప్రజాపక్షం/ఇల్లందు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల మూలాన ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అవుతున్నాయని, దీన్ని అడ్డుకునేందుకు దశల వారీ ఆందోళనకు సిద్ధంగా ఉండి అలుపెరగని పోరాటం చేస్తామని ఏఐటియూసి అనుబంధ సింగరేణి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజకుమార్ తెలిపారు. ఏఐటియూసి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణకు తలమానికంగా ఉన్న సింగరేణిని పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం మూలాన సమస్త మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. పాలకుల పనితీరు అధికారుల నిర్లక్ష్యం మూలాన నూతన భూగర్భంలో ఏర్పాటు ఓసీలకు అనుమతులు రావడం ఆలస్యం అవుతుందన్నారు. డిమాండ్‌కు తగినంత బొగ్గు ఉత్పత్తి నాణ్యత ధరలలో వ్యత్యాసం గుర్తించడంలో సమస్త అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలాన ఇతర ప్రాంతాల నుండి వినియోగదారులు బొగ్గు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో మంత్రులు ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ప్రస్తుత మార్కెట్‌కు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి ధరలను నిర్ణయించి సంస్థ మనుగడకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంస్థలకు పెర్మినెంట ఉన్నతాధికారి లేకపోవడం మూలాన నిర్ణయాలు తీసుకోకపోవడం సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరుగుతుందన్నారు. చైర్మన్లు మేనేజింగ్ డైరెక్టర్లు తక్కువ కాల పరిమితులతో పని చేయడంతో సమస్త సంబంధించిన సమస్యలను అవగాహన చేసుకోవడం సాధ్యం కావట్లేదని ప్రభుత్వం శాశ్వత అధికారుల నియమించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇల్లందు భవిష్యత్తుపై పోరాటం చేస్తామని తెలిపారు. బొగ్గు గనులకు పుట్టినిల్లు అయిన ఇల్లందుని కాపాడుకునేందుకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కొయ్యగూడెం పూసపల్లి ఓసీలను ఏర్పాటు చేసి ఇక్కడ యువతకు ఉపాధి కల్పించేందుకు మినీ థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కొరిమి సుందర్, బానోత్ బాలాజీ, గిరిజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, దాట్ల శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా అక్రమ క్రషర్..!

- గోరంత అనుమతులతో యథేచ్ఛగా దందా
- దుమ్ము, ధూళితో దెబ్బతింటున్న పంట పొలాలు
- పగలు రాత్రి శబ్దకాలుష్యంతో ప్రజల బెంబేలు
- గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ఖమ్మంరూరల్ మండలంలోని పోలెపల్లిలో క్షీరసాగరమథనం సాగుతోంది. అనాటి క్షీరసాగరమథనంలో విషాన్ని రాక్షసులకు పంచగా ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. క్రషర్ సాక్షిగా పోలెపల్లిగోళ్లపాడు ప్రజలను పగలు, రాత్రి అరి గోస పెడుతున్నారు. విషాన్ని ప్రజలకు పంచుతూ లాభాలను నిర్వాహకులు గడిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార బలంతో గోరంత అనుమతులు పొంది, ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనూ యథేచ్చగా కొనసాగిస్తున్నారు. ఓ పక్క దుమ్ము,దూళితో ప్రజలు శ్వాస కోస వ్యాధుల బారిన పడటంతో పాటు మరో పక్క శబ్దాకాలుష్యంతో బెంబెలెత్తుతున్నారు. ప్రజల పరిస్థితి అలా ఉంటే రైతుల పరిస్థితి వర్ణనతీతంగా ఉంది. పచ్చనిపంటపొలాల మధ్య ఏర్పాటు చేసిన క్రషర్‌తో పంటలు ధ్వంసమై దెబ్బతింటున్నాయి. ఇక్కడి ప్రజల వనరులను దోచుకుంటూ ప్రజలకే ముప్పు కలిగిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తుంది. తిన్నంటి వాసాలు లెక్కించిన చందంగా ఓ అధికార పార్టీకి చెందిన నేత గులాబి పార్టీ నేతకు అండగా సాగిస్తున్న దాష్టీకంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నిబంధనలకు తిలోదకాలు...

అధికారుల సాక్షిగా క్రషర్ నిబంధనలకు నిర్వాహకులు తిలోదకాలిచ్చారు. సుమారు 6ఎకరాలలో క్రషర్ ఏర్పాటు చేసినప్పటికీ ఎకరం 19గుంటలకు కన్వర్షన్ పొంది పర్మిషన్ తీసుకున్నారు. మిగిలిన భూమిని వ్యవసాయ భూమిగానే చూపిస్తూ ప్రభుత్వం నుంచి రైతుబంధుని దొడ్డిదారిలో పొందుతున్నారు. ఎకరం 19గుంటల్లో ఉన్న క్రషర్‌కు మాత్రమే పంచాయతీ పన్ను కడుతున్నారు. ఇలా ప్రభుత్వం, పంచాయతీ ఆదాయానికి గండి కొడుతూ అడ్డగోలు వ్యవహారాన్ని యాథేచ్ఛగా సాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం పంచాయతీ నుంచి తీర్మానంతో పాటు నో అబ్జెక్షన్‌ను పొందాలి. అలాగే పంచాయతీ వద్ద ఏర్పాటులో అభ్యంతరాలు ఉంటే తెలపాలని నోటీసుబోర్డులో బహిరంగంగా అతికించాలి. కానీ ఇలాంటివేమి పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడి పచ్చని పంట పొలాలు ధ్వంసమవుతుండటంతో పాటు పగలు, రాత్రి అందులో నుంచి శబ్దాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్రషర్‌తో పచ్చని ప్రకృతి మొత్తం కనుమరుగవుతున్న పరిస్థితులు నెలకొన్నాయి.

### ముడుపులతో కళ్లు మూసుకున్న అధికారులు

సామాన్యుడు చిన్న తప్పు చేస్తేనే నిబంధనల పేరిట నానా హంగామ సృష్టించే అధికారులు ఈ క్రషర్ విషయంలో మాత్రం ముడుపులతో కళ్లు మూసుకున్నారు. ఏండ్లుగా సమస్య తీవ్ర స్థాయిలో ఉందని, ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్థితిలో లేకుండాపోయారు. తమ పరిధిలోనిది కాదంటే తమ పరిధిలోనిది కాదంటూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అడ్డగోలుగా ఇంత దందాను సాగిస్తూ ప్రజల ప్రాణానికి ముప్పును కలిగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోకపోవడంపై పెద్ద ఎత్తున్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్థులే సోమవారం కలెక్టర్‌ను కలిసి అక్రమ క్రషర్‌ను నిలిపివేయాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే క్రషర్‌పై అలుపెరగని పోరాటంతో పాటు అక్కడే ధర్నాను చేసేందుకు సిద్ధమవుతుండటం పరిస్థితికి అద్దం పడుతుంది.

### లోకయుక్తలో ఫిర్యాదు చేస్తాం: సోల్‌వర్కర్, శివ



తమ గోసపై అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. అందుకే జిల్లా కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశాము. ఇప్పటికైన తమకు న్యా యం జరగుతుందని ఆశిస్తున్నాము. లేని పక్షం లో లోక యుక్తలో ఫిర్యాదు చేస్తాం.

### విచారణ చేస్తాం: తహశీల్దార్, పిల్లి రాంప్రసాద్



జిల్లా కలెక్టర్ గారికి అందిన ఫిర్యాదు మేరకు క్రషర్ అనుమతలపై విచారణ చేసి నివేదికను అందిస్తాము. 2023లో క్రషర్ ఏర్పాటుకు అనుమతులు పొందినట్టుగా తెలిసింది, అవి ఏమిటో పరిశీలిస్తాము.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ



ప్రజాపక్షం/సత్తుపల్లి: త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలలో సిపిఐ పార్టీ పోటీకి సిద్ధంగా ఉందన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ. సోమవారం సత్తుపల్లిలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులు, వ్యాపారులు, ఆటో, హమాలి, తాపీ, పెయింటింగ్ వర్కర్స్ ఇంకా అనేక రంగాల్లో ప్రజా సంఘాల ద్వారా విస్తరించి, పోరాటాల నిర్వహించడం జరిగిందని, ఇళ్ల స్థలాల కోసం సింగరేణి నిర్వాసితుల సమస్యలపై ఎన్టీఆర్ కాలనీ, వెంగళరావు నగర్, విరాట్ నగర్, ద్వారకాపురి కాలనీ, గాంధీ నగర్, జలగం నగర్ తదితర కాలనీలతో పాటు అనేక ప్రాంతాల్లోఎన్నో పోరాటాలు నిర్వహించిన సిపిఐ పార్టీ భవిష్యత్తులో మున్సిపాలిటీలో కూడా తమ పేద ప్రజల సమస్యలు వినిపించేందుకు సమాయత్తమవుతుందన్నారు. బావ సారూప్యత కలిగిన పార్టీలతో పొత్తులు పెట్టుకుని ఈ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నట్లు దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తడకమళ్ళ యోబు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఫిట్ సెక్రెటరీ జి నరసింహారావు, ఉపాధ్యక్షులు భీమయ్య, భరణి , కాగితం వెంకటేశ్వరరావు, ఉపేంద్ర చారీ, బొగ్గు సుధాకర్,వెంకన్న,రమణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు

ప్రజాపక్షం/సత్తుపల్లి: సత్తుపల్లి మండలంలో గ్రామస్థాయిలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో సీఎం కప్ క్రీడా పోటీలను క్లస్టర్ల వారీగా నిర్వహించనున్నట్లు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) తెలిపారు. ఈ పోటీలు మంగళవారం నుంచి సత్తుపల్లి మండలం పరిధిలో జరగనున్నాయి.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను నాలుగు క్లస్టర్లుగా విభజించి, ఆయా క్లస్టర్ హెడ్‌క్వార్టర్లలో క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, యోగా, రిక్రియేషనల్ (పిల్లలు/ఇతరులు) విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.

### క్లస్టర్ వివరాలు ఇలా ఉన్నాయి...

క్లస్టర్2 (గంగారం): 20012026 గంగారం, బేతుపల్లి, రాంగోవిందపురం, పాకలగూడెం, రామనగరం, తాళ్ళమడ, నారాయణపురం. క్లస్టర్3 (సదాశివునిపాలెం): 20012026సదాశివునిపాలెం, సిద్ధారం, గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, తుంబూరు, కిష్టాపురం. క్లస్టర్ 1 (కాకర్లపల్లి): 21012026 కాకర్లపల్లి, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, రేగళ్లపాడు క్లస్టర్4 (కిష్టారం): 21012026 కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట గ్రామస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు. అక్కడ గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని ఎంపిడిఓ తెలిపారు.ఇప్పటికే నమోదు చేసుకున్న క్రీడాకారులందరూ తప్పనిసరిగా ఈ పోటీలలో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పశువుల అక్రమ రవాణాదారులు అరెస్ట్



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్నపురెడ్డిపల్లి గ్రామం వెంకటాపురం క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో 6లేగ ఆవు దూడలను అక్రమంగా రవాణా చేస్తూ కబేళాలకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అన్నపురెడ్డిపల్లి పోలీసులు అరెస్టు చేవారు. వారి వద్ద నుండి ఒక అశోక్ లైల్యాండ్ మినీ ట్రక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ విజయసింహారెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఇద్దరు వ్యక్తులు అన్నపురెడ్డిపల్లి మండలంలోని పరిసర గ్రామాలలో రైతుల వద్ద నుండి లేగ ఆవు దూడలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు సంబంధించిన వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించేందుకు ఆశోక్ లైల్యాండ్ మినీ ట్రక్‌లో అక్రమంగా తరలిస్తున్నట్లు తెలిసిందని ఈ నేపథ్యంలో వెంకటాపురం క్రాస్ రోడ్ వల్ల వాహనాన్ని అడ్డగింఇచ, ఇద్దరు వ్యక్తులను, వాహనాన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎవరైనా పశువులను అక్రమంగా కబేళాలకు తరలిస్తంటే పోలీసుల కు సమాచారం అందించాలని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మల్లయ్య మృతికి నివాళి



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురంలోని కాల్వబజార్‌కి చెందిన సీనియర్ తాపీ మేస్త్రీ మండలంలో ఉన్న కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతో మందిని తాపీ మేస్త్రీలుగా తీర్చిదిద్దిన చింతల మల్లయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధాకరమని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ అన్నారు. మృతి చెందిన విషయం తెలుసుకొని సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి చింతల మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి, వారి పార్థివ దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు మొలకాల వెంకన్న, మల్లెం మోహన్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, ముద్దుశెట్టి నరసింహారావు, మల్లెబోయిన లింగయ్య, తోట వెంకట నరసయ్య, రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, మాదాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత వసంతాల ముగింపు సభ విజయవంతం

ప్రజాపక్షం/బూర్గంపాడు: భారతదేశంలో భారత కమ్యూనిస్టు పా ర్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందరర్భంగా ఈ నెల 18వ తేదీన ఖమ్మంలో పది హేను వేల మంది జన సేవాదళ్ కార్యకర్తలు, వెయ్యి మంది రైతులు, కార్మికులు, లాయర్‌లు, కులవృత్తులు వారు, ప్రజానాట్యమండలి జాన పద తదితర కళాకారులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని సిపిఐ జిల్లా సమితి నాయకులు పేరాల శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ, పార్టీ అనుబంధ ప్రజా సంఘాల, కేంద్ర, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు అభిమానులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా విప్లవ ధన్యవాదాలు తెలిపారు.

## స్వేఛ్ఛా సమానత్వం కోసం పోరాటం



ప్రజాపక్షం/కారేపల్లి: మహిళలకు స్వేఛ్ఛా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్‌లో ఐద్వా జాతీయ మహాసభలు పురష్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 తేదీ వరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుతామన్నారు. ఈనెల 25న హైదారాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజిన్ కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ తండా సర్పంచ్‌కు సన్మానం



ప్రజాపక్షం/కారేపల్లి: భాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ సర్పంచ్ బానోత్ హీరాలాల్‌ను ఎంఇఓ దుగ్గిరాల జయరాజ్ ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా ఎంఇఓను కలిసేందుకు వెళ్లిన సర్పంచ్‌ను ఎంఇఓ సన్మానించి, గ్రామంలోని పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు గాంధీ, రాంబాబు, భాగ్యనగర్ తండా వాసులు ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్ నాయక్, లావుడ్యా లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభం

**- మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క**





**ప్రజాపక్షం/ మధిర :** మధిర పట్టణంలో రూ.34కోట్లతో నిర్మించిన మధిర ఏరియా ఆసుపత్రిని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన మధిరలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇక్కడి ప్రజల సౌకర్యార్థం 100పడకల ఆసుపత్రిని నిర్మించటం జరిగిందని, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన వైద్య సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వంద పడకల ఆసుపత్రిలోని ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిని కూడా భట్టి ప్రారంభించారు. అనంతరం స్థానిక రెడ్డి గార్డెన్‌లో శ్రీశక్తి, డ్వాక్రా గ్రూపు మహిళతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. శ్రీ శక్తి, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి వారు ఆర్థిక స్వాలంభన సాధించేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వం తోడ్పాటునందించటం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం శ్రీశక్తి, డ్వాక్రా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, విద్యుత్‌శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసచారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండబాల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

**-సర్పంచ్‌ల శిక్షణా తరగతుల్లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవీని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఖమ్మం నగరంలోని టిటిడిసి సమావేశ మందిరంలో జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు సోమవారం నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీజతోకలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్‌ల పాత్ర, బాధ్యతలు అందించాల్సిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచ్‌లుగా ఎన్నికైన సందర్బంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత పోటా పోటీగా జరిగిన ఎన్నికల్లో ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందన్నారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రటరీలతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పాలన అందించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడ వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలను ఏర్పాటు చేయాలని, ఉన్న చెట్లతో పాటు కొత్త మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా పన్నుల వసూళ్లు చేపట్టి నిధులు సమకూర్చుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించేందుకు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సర్పంచ్‌లు పని చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా కాక ప్రజా సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సర్పంచ్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో దీక్షారైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, నూతనం గా ఎన్నికైన సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

**-సిఐ ఉస్మాన్ షరీఫ్**



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకున్నప్పుడే ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని రఘునాథపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలంలో అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ ఉస్మాన్ షరీఫ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణ నష్టాన్ని తగ్గించి ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యం చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే ఎక్కువ ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం, హెల్మెట్, సీటు బెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. పది రోజుల పాటు ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణాలు, గ్రామాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కళాశాలలు, పాఠశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలిసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మారుతుందన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారీ నిమిత్తం ప్రతిశాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను క్లుప్తంగా అందించాలన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగీలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించారు. పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** పదవ తరగతి విద్యార్థులకు వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీని చేపట్టారు. సోమవారం మండల పరిధిలోని కోయచలక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వంకాయలపాటి రంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారులు వంకాయలపాటి కిరణ్ రమాదేవి ఏర్పాటు చేసిన అల్పాహార పంపిణీని ప్రారంభించారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు అల్పాహారాన్ని పంపిణీ చేయనున్నారు. విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసినందుకు హెచ్‌ఎం శిరీష వంకాయలపాటి కిరణ్ రమాదేవి కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శిరీష, ఉప సర్పంచ్ మాధంశెట్టి హన్మంతరావు, రేగులచలక కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు యండపల్లి వెంకటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి వస్తువులు పంపిణీ




**ప్రజాపక్షం/ తల్లాడ :** సన్‌రైజ్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నారాయణపురం 3 అంగన్‌వాడీ కేంద్రానికి అవసర మైన వస్తు సామగ్రిని పంపిణీ చేశారు. సోమవారం సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు సామినేని మురారి మనవరాలు కుంచేటి తనుశ్రీప్రియ పుట్టిన రోజు సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన రూ. 20వేల విలువ గల బేబీ చైర్స్, గర్భిణీలకు, బాలింతలకు కుర్చీ లు, వాటర్ క్యాన్స్, కుక్కర్, ్కర్ వంటి మొదలగు సామాగ్రిని అందజేశారు. ఈ సందర్బంగా ఎంపిడివో ఏనుగు సురేష్‌బాబు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన వస్తువులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ వస్తువులు చిన్నారులకు, గర్భిణీలు, బాలింతలకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎంఈవో దామోదర ప్రసాద్ మాట్లాడుతూ సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని సంస్థ బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాలతిదాస్, ఏనుగు కిరణ్‌బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పంచాయతీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రీకరణ కొరకు దరఖాస్తు సమర్పించాలి




**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని రైతులందరికి యాంత్రీకరణ పథకం కింద కూసుమంచి మండలానికి రోటవేటర్(10), గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్)1, సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి తెలిపారు. ఈనెల 20 నుండి 22వ తేదీ వరకు అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని, కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అప్లికేషన్లు సమర్పించాలని తెలిపారు. చిన్న సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం సబ్సిడీ మీద ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేటర్ ఆర్‌సి వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీ చేయబడినది, అర్హత ఎకరం పైబడి ఉన్న రైతులు, రైతు యొక్క పాస్ పోర్ట్ ఫోటోలు 2లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని తెలిపారు.

# వైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువు

## రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి





**ప్రజాపక్షం/వైరా:** వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా రిజర్వాయర్‌ను తెలంగాణ రాష్ట్ర పెస్ అకాడమి చైర్మన్ కె శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా రిజర్వాయర్ ప్రాంతంలోని మిషన్ భగీరధ బోడేపూడి సుజలస్రవంతి మంచినీటి పధకాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు నిజాం నవాబులు కట్టించిన వైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువులాంటిదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్‌కు కృష్ణ, గోదావరి జలాలను అనుసంధానం చేయడంవలన సాగునీరు, తాగునీరు అందించడంలో గ్రామీణ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి జలాలు సాగునీటి వినియోగంలో వాటాల వద్ద ఘర్షణలు లేకుండా వృధాగాపోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్‌లు ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టి రైతులకు ఉపయోగపడేవిధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. నీరుఉన్నచోటనే సంస్కృతి సంపద ఉంటుందని అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి కృష్ణజలాలను నినియోగించుకునేందుకు కృషిచేయాలని అన్నారు. ఆయన వెంట టియుడబ్ల్యూ ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## సర్పంచుల శిక్షణా తరగతుల్లో జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** గ్రామాల సమగ్రాభివృద్ధిలో గ్రామ పంచాయితీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సర్పంచ్‌లకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గామ పంచాయితీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లాలోని డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటి పాత క్యాంపస్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన జ్యోతిప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణా తరగతులు సోమవారం నుండి 23వ తేది వరకు, వచ్చే నెల 3 నుండి 7వ తేది వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. తొలి విడత శిక్షణా కార్యక్రమం జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన సర్పంచ్‌లకు జరగుతుందన్నారు. సర్పంచ్‌లు గ్రామ పాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యమని చెప్పారు. శిక్షణలో భాగంగా పంచాయితీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించాల్సిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామ పంచాయితీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌళిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో మంచినీటి యద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రోడ్లు, వీధి దీపాలు, విద్యుత్ స్తంబాలు, పబ్లిక్ మరుగుదొడ్లు వంటి మౌళిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతీ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌళిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది సర్పంచ్‌లు నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం అందించే తీరును గమనించాలని సూచించారు. సర్పంచ్‌ల పరిధిలోని అక్షరాస్యతా పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పోస్టుఆఫీసుల్లో ఖాతా తెరిచి సం.కు రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్‌పిఎస్ పథకంల గ్రామస్తులు చేరేలా సర్పంచ్‌లు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, ప్రతీ సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్ధిక స్థితి మెరుగు పడుతుందని చెప్పారు. సర్పంచ్‌లు కేవలం పంచాయితీ శాఖకే పరిమితం కాకుండా గ్రామ పంచాయితీ పరిధిలో జరిగే ప్రతీ పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో ఇప్ప, ఇప్ప చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. పశు సంపదన పెంపుదలకు కృషి చేయాలని తెలిపారు. గ్రామాల్లో 18 నుండి 20 సం. లోపు వయస్సున్న నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా యంత్రాగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచ్‌లు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, డిపిఓ సుధీర్, శిక్షణ డిపిఓ అనూష, డిఎల్‌పిఓ ప్రభాకర్, రమణ, టిడిఐఆర్టి సెంటర్ హెడ్ సుభాష్ చంద్రగౌడ్, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీసులు కృషి చేయాలి

## - నేర సమీక్షా సమావేశంలో ఎస్‌పి రోహిత్ రాజ్




**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రాబోయే రెండో సాధారణ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పోలీసులు పనిచేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి వారిపైనైనా కఠినంగా వ్యవహరించాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. జిల్లా పోలీస్ అధికారులతో సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అనునిత్యం అవగాహన కల్పించాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్‌అలైవ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించాలని, ఫోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్‌పి రెహమాన్, పాల్వంచ డిఎస్‌పి సతీష్‌కుమార్, ఇల్లెందు డిఎస్‌పి చంద్రబాను, మణుగూరు డిఎస్‌పి రవీందర్ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి మల్లయ్య స్వామి, సైబర్ క్రైమ్ డిఎస్‌పి అశోక్, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ వైరా :** వైరా రిజర్వాయర్ సందర్శనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఘన స్వాగతం పలికారు. సోమవారం వైరాలో జరిగిన కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డిని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్ ను జర్నలిస్టులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏపూరి రాజారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, అక్కిశెట్టి రవితేజ, నూతకాని శ్రీనివాస్, గొల్లమందల విజయ్, హతవుల్లా, సీతారాములు, ప్రశాంత్, మహేష్, నాగరాజు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం 2026 క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో క్యాలెండర్‌ను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, డిఎస్‌డివో సునీల్‌రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బిక్కు, కార్యదర్శి కె. వెంకటరమణ, గౌరవాధ్యక్షులు వెంకన్న, సొసైటీ అధ్యక్షులు కోడి లింగయ్య, రాష్ట్ర నాయకురాలు అంజమ్మ, ఓదేలు, కృష్ణయ్య, సీతారాములు, బుర్రి వెంకన్న, కనకరావు, షఫీ, చావా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన కందాళ



**ప్రజాపక్షం/కూసుమంచి:** మండలంలోని తురకగూడెం గ్రామం బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు డాక్టర్ బొల్లం శ్రీను ఇటీవల హార్ట్ స్ట్రోక్‌తో చనిపోయిన విషయం తెలిసిందే. బొల్లం శ్రీను కుటుంబాన్ని పాలేరు మాజీ ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దేవరశెట్టి సత్యనారాయణ, కన్నెబోయిన వీరభద్రం వారి కుటుంబాలని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించి భరోసా పాలేరు మాజీ ఎంఎల్‌ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి ఇచ్చారు. ఈకార్యక్రమంలో తురకగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచి కన్నబోయిన లింగయ్య, ఉదయ్, కిరణ్, మంగయ్య, పిట్టయ్య, రామారావు, వీరేందర్, అశోక్, నరేందర్, బొల్లం బాలకృష్ణ, బొల్లం నాగరాజు, బొల్లం శ్రీనివాస్, బొల్లం పిట్టయ్య, బయ్య వెంకన్న, జీడయ్య, రెడ్డెబోయిన రామారావు, కన్నెబోయిన శ్రీను, బొల్లం మల్సూర్, కొమ్ము వెంకటేశ్వర్లు, మల్లెబోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన సురేష్, రెడ్డిబోయిన పుల్లారావు, బుర్రం శివ సాయి, జూలూరి వీరస్వామి, కన్నెబోయిన నరేష్, కూసుమంచి మండల పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్‌పిటిసి రామచంద్రనాయక్, మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, మలిడి వెంకన్న, రవి, బుచ్చిబాబు, బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి బాలాజీ, మాజీ ఎంపిటిసి రామ్‌రెడ్డి, సర్పంచులు బానోతు బిక్షం నాయక్, సలీం, కిషన్, కాసాని సైదులు, జగిత్యా, కొండపల్లి సతీష్, గోపే రాము, దాసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.